## రియల్టర్ హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లెక్రైం, మే 4 ప్రభాతవార్త :



మదనపల్లెలోని రియల్టర్ శ్రీనివాసులురెడ్డిపై తన సొంత అన్న హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పాఠకులకు విధితమే. నిందితులైన అన్న రమణారెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డిలను పట్టణ సిఐ యువరాజ్, పోలీసులు రూరల్ మండలం తట్టివారిపల్లెరోడ్డు వద్ద ఇద్దరి ముద్దాయిలను శనివారం అరెస్టు చేసి వారి నుంచి రెండు కత్తులు, రక్తపు మరకలు గల చొక్కాలను, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. స్థానిక సిటిఎం రోడ్డులోని ఇండస్ట్రీయల్ ఏస్టేట్ శివాజినగర్‌లో కాపురమున్న రియల్టర్ శ్రీనివాసులురెడ్డికి, ముద్దాయిలకు తట్టివారిపల్లెలోని 10కుంటల జాగాకు తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో సొంత అన్న రమణారెడ్డి, అయన కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డిలకు పథకం పన్ని శ్రీనివాసులురెడ్డిపై రమణారెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డిలు ఇద్దరూ ఒక్కసారిగా కత్తులు, కొడవళ్ళతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈనేపథ్యంలో శనివారి ముద్దాయిలు ఇద్దరూ తట్టివారిపల్లె రోడ్డులో ఉండగా అరెస్టు చేసి వారినుంచి కత్తులు, ద్విచక్రవాహనం, బట్టలు స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని అరెస్టు చేయడంలో సిఐ యువరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు బూటకపు మాటలు నమ్మద్దు

### మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి

మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇస్తున్న బూటకపు మాటలు నమ్మద్దు అంటూ మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి తెలిపారు. శనివారం ఆయన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌తో కలసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇటీవల రాజంపేట పార్లమెంటరీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించినపుడు పోయిన ప్రాంతానికి అల్లా జిల్లాకేంద్రం చేస్తానంటూ చెప్పడం హస్యాస్పందంగా ఉందన్నారు. మదనపల్లె సభలోనూ జిల్లాకేంద్రం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. అదే విధంగా రాజంపేట వెళ్ళినపుడు అక్కడ కూడా రాజంపేటను జిల్లా చేస్తానని పదే పదే చెప్పారన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగానే ఉంటుందని చెబుతూ ఓటర్లను మభ్యపెడుతున్నారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను ఎవరూ నమ్మరాదంటూ చెప్పారు. వైకాపా పాలనలోనే రాష్టం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. టిడిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్న ల్యాండ్ టైటలింగ్‌యాక్టుపై కూడా ఎవరూ అపోహాలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షమీంఅస్లాం, సాయిప్రసాద్‌రెడ్డి, ఆనందపార్థసారధులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణమే లక్ష్యం:ఎస్ఐ చంద్రశేఖర్

రామసముద్రం, మే 5 ప్రభాతవార్త :



ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతారణంలో తమ ఓటుహక్కును వినియోగించుకునే విధంగా ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీస్‌లు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఆదాయ పెంపుకు కృషి చేయండి

### డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :



ఆర్టీసి సంస్థ ఉద్యోగులు చిత్తశుద్దితో పనిచేసి సంస్థ ఆదాయానికి కృషి చేయాలని వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఆర్టీసి ట్రాఫిక్ సిబ్బది, గ్యారేజ్ ఇన్‌చార్జ్‌లతో ఈపికే సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో ప్రొపార్మన్స్‌ను తెలియజేశారు. ఈనెల నుంచి జూలై నెల వరకు పీక్ సీజన్ అయినందును అందరూ కలసిమెలసి ఇష్టంగా పనిచేసి డిపో ఆదాయానికి కృషి చేయాలన్నారు. తక్కువ పికే వచ్చిన సర్వీసులను పరిశీలించి ఆ సర్వీసుల ఆదాయాన్ని పెంచాలన్నారు. ఆర్టీసి సంస్థ లాబాల్లో ఉంటేనే ఉద్యోగులు అందరూ బాగుంటారన్నారు. ఆర్టీసి ఆదాయ లక్ష్యంగానే పనిచేయాలన్నారు.

## హోమ్ ఓటింగ్ విధానంపై అవగాహన



మదనపల్లె, మే 4 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని చిప్పిలి గ్రామంలో ఎంపిడిఓ, పోలింగ్ అధికారి భానుప్రసాద్ హోమ్ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. మొత్తం 11ఓట్లు నమోదు చేసుకోగా వీటిలో ఒకరు మృతి చెందడంతో పది హోమ్‌ఓట్లును కేటాయించారు. పదికి పదికి పూర్తి కావడం జరిగిందని తెలిపారు. పోలింగ్ అధికారిగా రూపానంద్, ఓపిఓ సురేంద్ర, మైక్రో అబ్జర్వర్ మల్లికార్జున, బిఎల్‌ఓలు, బూత్‌లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఈశ్వర్‌రెడ్డినగర్‌లో నాకాబంధీ



ప్రొద్దుటూరు క్రైం, మే 4, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది మరియు కేంద్ర బలగాలతో శనివారం ఈశ్వర్‌రెడ్డినగర్‌లో నాకా బంధీ నిర్వహించి ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిని సీజ్ చేయడం జరిగింది. ఎన్నికల సందర్భంగా కొత్త వ్యక్తులు ఉన్నారేమో అని మారణాయుధాలు ఉన్నాయనే అనుమానంతో సోదాలు చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికలలో గొడవలకు దిగి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్, ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్, టుటౌన్ సీఐ అబ్దుల్ కరీం, త్రీటౌన్ సీఐ వెంకటరమణ, రూరల్ సీఐ రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### - వివిధ పార్టీల నాయకులతో డీఎస్పీ సమావేశం

ప్రొద్దుటూరు క్రైం, మే 4, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ డీఎస్పీ ములీధర్ సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు పోకుండా ఎన్నికలు జరగాలని ఏదైనా ఇబ్బందులకు గురి చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో భాగంగా టుటౌన్ పీఎస్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి వారికి సూచనలు చేశారు.



ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా కేంద్ర బలగాలైన సీఆర్‌పీఎఫ్ రావడం జరిగిందని ఓటింగ్ రోజున పోలింగ్ బూతులలో వెబ్ కాస్టింగ్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ కరీం, సబ్ ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడైన పాలను మార్పు చేస్తాం

### : సూపర్‌వైజర్ సరస్వతమ్మ

వీరబల్లి, మే04,ప్రభాతవార్త :

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాల కాంట్రాక్టర్లు పాడైన పాలను ఇవ్వకుండా మంచి పాలను ఇవ్వాలని వీరబల్లి మండల అంగన్వాడీ సూపర్‌వైజర్ సరస్వతమ్మ తెలిఎపారు. శనివారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ వీరబల్లి మండలంలో ని పెద్ద హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో చెడిపోయిన పాల ప్యాకెట్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆయా కాంట్రాక్టర్లతో మాట్లాడి పాడైన పాల ప్యాకెట్ల స్థానంలో మంచి పాల ప్యాకెట్లు తెప్పించుకొని పిల్లలకు ఇవ్వాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఏమైనా పాలు పాడైనట్లు తెలిస్తే వెంటనే రిప్లై చేసుకోవాల్సిందిగా తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు మండుతున్నాయని వాటి ప్రభావంతో పాలు పాడై ఉండవచ్చని తెలిపారు. అలా పాడైన పాలను పక్కన బెట్టి మంచి పాలను పిల్లలకు ఇచ్చి వారిి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. పిల్లల ఆరోగ్య విషయంలో అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని తెలిపారు.

## మూగజీవులకు తాగునీరు సరఫరా



రామాపురం, మే 4, ప్రభాతవార్త: కడప-చిత్తూరు 40వ జాతీయ రహదారిలో రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని మూగ జీవులకు నీలకంతరావుపేటకు చెందిన షేక్ మహబూబ్ బాషా సీహెచ్ ఇషాద్ అహ్మద్, సమీరాఖాన్‌లు శనివారం మూగ జీవులకు ట్యాంక్‌ల ద్వారా తాగునీరు తొట్లలో నింపారు. ఈ వేసవిలో ఎక్కడ చూసినా నీటి సమస్య ఉండడంతో పెద్ద మనసు చేసుకొని మూగ జీవులకు ఘాటుపై ఏర్పాటు చేసిన నీటి తొట్లలో నీటిని నింపి వాటి దాహం తీర్చారు.

## రహదారిని పునరుద్ధరించాలి

### - ఎమ్మార్వోకు గ్రామస్థుల వినతి

కమలాపురం, మే 4, ప్రభాతవార్త:



రాయునిపేట నుంచి పందిళ్లపల్లె రహదారి అనాది కాలం నఉంచి రాయునిపేట గ్రామస్థులకు రహదారి ఉండేదని అయితే ఈ రహదారిని సుబ్రమణ్యం శర్మ(సుబ్బయ్య) అర్ధరాత్రి గ్రామస్థులకు తెలియకుండా ధ్వంసం చేశారని ఈ రహదారికి మరమ్మతులు చేయించి పునరుద్ధరించాలని ఎమ్మార్వో సుబ్రమణ్యకు రాయునిపేట గ్రామస్థులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రుక్మాంగదరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఆంజనేయరెడ్డి, రామకృష్ణారెడ్డి, సాంబశివారెడ్డి, పెద్ద వీరయ్య, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బలగాల కవాతు



కమలాపురం, మే 4, ప్రభాతవార్త: కమలాపురం మండలం సంబటూరు మరియు కోగటం గ్రామాల్లో శనివారం సీఐ రామకృష్ణ, ఎస్సై హృషికేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## టీకాలతో ఆరోగ్య రక్ష



చాపాడు, మే 04, ప్రభాతవార్త: 0-16 సంవత్సరాల లోపు వయస్సు ఉండే చిన్నారులకు వ్యాధి నిరోదక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేష్‌కుమార్ వైద్య సిబ్బందికిసూచించారు. శనివారం మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూబిడ్డ పుట్టిన వెంటనే బీసీజీ 45రోజులకు మొదటి డోసు, 75రోజులకు రెండవ డోసు, 105రోజులకు మూడవ డోసు, 9నెలలకు మీజిల్స్, 16 నెలల నుండి 24నెలలలోపు బూస్టర్ డోసు వేయాలన్నారు. గర్భిణీ మహిళలకుధనుర్వాతం రాకుండా ఇంజక్షన్ ఇవ్వాలన్నారు. గర్భిణీ మహిళలు మామూలు కంటే పావు భాగం ఆహారం ఎక్కువ తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి పౌష్టికాహారం పొందడంతో పాటు సరైన నిద్ర, విశ్రాంతి కలిగిఉండాలన్నారు. ముర్రుపాలు బిడ్డ ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందన్నారు. అనంతరం చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ కావ్యమాధురి, డాక్టర్‌ఓబులేసు, సీహెచ్‌ఓ మహదేవ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య, నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్లు సరస్వతి, బాబూరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లమాపురంలో వరద సమక్షంలో టీడీపీలో చేరికలు



ప్రొద్దుటూరు అర్బన్, మే 04, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలోవైసీపీ నుండి బాలసుబ్బరాయుడు, అంకిరెడ్డి, శంకర్ బాబు పలువురు కుటుంబాలు శనివారం టీడీపీలో చేరారు. ఈ సంధర్భంగా టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సాదారంగా ఆహ్వానిస్తూ కండువా కప్పి శుభాకాంక్షలుతెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కారక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ మండ్ల మల్లికార్జున, మాజీ ఎంపీపీ నంద్యాలరాఘవరెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి, బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### :నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణ

బద్వేలు , మే4 ప్రభాతవార్త



:ఈ నెల 13వ తేది జరగబోయే సారస్వతిక ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లుసిద్ధం చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డీవోకార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాల్ ద్వారా మొత్తం 2250మందిఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. 5వ తేది జరగబోయే పోస్టల్‌బ్యాలెట్‌కు సంబంధించి స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే తేది అత్యవసర సేవలందించేవారు, పోలిసు పర్సనల్స్, ఇతర విభాగాల వారు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరితోపాటు 200మంది వృద్దులు సైతం తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేయవచ్చని ఇందుకోసంఅన్నిఏర్పాట్లుపూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 7 మండలాలు, 153 రెవెన్యూ గ్రామాలతో పాటు 86 పంచాయతీలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,19,290 ఓటర్లు ఉండగా ఇందులో పురుష ఓటర్లు 1,09,160మంది ఉండగా మహిళా ఓటర్లు 1,10,122 మంది ఉన్నారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 1950నెంబరును సంప్రదించాలన్నారు.

## ఓటు వజ్రాయుధం వంటిది..



కడప కార్పొరేషన్, మే 2, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని ఏ1 అంబులెన్స్ నాగరాజు అన్నారు. ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కడప నగరంలో ఐటీఐ వద్ద గాంధీ సర్కిల్లో ఓటు దాని విశిష్టత గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. కనుక నిజాయితీ పరులకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు జాషువా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సరే.. విద్యార్థుల సమస్యలు అధికారులకు పట్టదా..

### - సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఎదురుచూపు

కలికిరి, మే 4, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని విద్యార్థుల సమస్యలను మండల రెవెన్యూ అధికారులు గాలికొదిలేశారు. ఇటీవల 10, ఇంటర్ ఫలితాలు రావడంతో విద్యార్థులు ఉత్తమ కోర్సులకు, కళాశాలలో చేరేందుకు కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయినా వీఆర్వోలు కానీ, మండల స్థాయి రెవెన్యూ అధికారులు కానీ సర్టిఫికెట్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. పంచాయతీలలోని రెవెన్యూ అధికారులను సర్టిఫికెట్ల గురించి విచారిస్తే మండల రెవెన్యూ యంత్రాంగం పీలేరులో ఎన్నికల విధుల్లో ఉన్నారని దాటవేస్తున్నారు. మండల స్థాయి అధికారులను ఫోన్లలో సంప్రదించగా వారు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సకాలంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చూడాలని కోరుతున్నారు.

## పైప్ లైన్ లీకేజీతో త్రాగునీరు కలుషితం

ముద్దనూరు, మే 04, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల పరిధిలోని యామవరం గ్రామంలో గత నెల రోజుల నుండి గ్రామాంలో మంచినీటి సరఫరా చేసే మెయిన్ లైను తీకేజ్ అయి కలుషిత నీరు వస్తున్నట్లు గ్రామస్థులుతెలిపారు. అసలే ఎండాకాలం గ్రామంలో సరిపడా త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతుంతే ఇలా లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతుందన్నారు. ఇప్పటికైన సంబంధింత అధికారులు చొరవ తీసుకొని మంచినీటిలీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన తెలుగుదేశం నాయకులు

ఖాజీపేట, మే 04, ప్రభాతవార్త:



ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొడ్డవాండ్ల వెంకటపతి(75) మృతికి తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం అనారోగ్యంతోబాధపడుతున్న వెంకటపతి వడదెబ్బ కారణంగా మృతి చెందిన విశయం తెలిసి మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మిల్లు శ్రీను మరియు తెలుగుదేశంనాయకులు వెంకటపతి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వెన్నపూస ఓబుల్‌రెడ్డి, ఇట్టెం శ్రీరాములు యాదవ్, అంకాల్ యాదవ్ పాల్గొన్నారు.

## విధ్యార్థులకు బ్యాగులు, విద్యా సామాగ్రి వితరణ

### రైన్ సైన్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివకృష్ణ



ఖాజీపేట, మే 04, ప్రభాతవార్త: మండలంలోని ఒక పాఠశాలలో చదువుతున్న విధ్యార్థిని విధ్యార్థులకు కావలసిన విద్యా సామాగ్రిని రైన్ సైన్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ అరుణలు ఉచితంగా అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సేవా ధృక్పధంతో మంచి చేయాలనే సంకల్పంతో ఖాజీపేటలోని గౌమతి స్కూల్ నందు ఉన్న విధ్యార్థిని, విధ్యార్థులకు బుక్స్ పెట్టుకునేందుకు బ్యాగులు, విద్య సామాగ్రి తదితర వస్తువులనుపంపిణీ చేయడం జరిగిందన్నారు. విధ్యార్థిని విధ్యార్థులంతా చక్కగా చదువుకొని గొప్ప గొప్పగా ఎదగాలని, తల్లి తండ్రి ఆశలు నెరవేర్చాలని, మన గ్రామానికి కూడ మంచి పేనే తీసుకురావాలని విధ్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ మనీష్, మేనేజర్ ఆర్.పెంచల కృష్ణ, కే.నాగిరెడ్డి, పీవి సుబ్బారెడ్డి, ఎస్.కేశవరెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నిమ్మనపల్లె, మే 4 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డ ఘటన నిమ్మనపల్లెలో శనివారం జరిగింది. ఎస్ఐ లోకేష్‌రెడ్డి కథనం మండలంలోని కందూరురోడ్డు సైదాపేటలో కాపురం ఉండే మునీర్‌ఖాన్(20) సొంతపనిమీద బైకులో నిమ్మనపల్లెకు బయలుదేరాడు. స్కూటర్ మార్గమద్యంలో సైదాపేట దర్గావద్దకు రాగానే అదే ఊరికి చెందిన రైతు లక్ష్మయ్య(60) రోడ్డు దాటుతుండగా బైకు లక్ష్మయ్యను ఢీ కొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే ధ్యేయం

బద్వేలు , మే4 ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో పోలీసులు ఫుట్‌మార్చ్‌నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగు గంగ కాలనీ, సుమిత్రానగర్, రామాంజనేయనగర్‌లో ఈ కార్యక్రమంనిర్వహించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని అందుకు తాము భరోసా ఇస్తున్నామనితెలిపారు. ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగం ద్వారా సంక్రమంచిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోంచుకునేలా రక్షణ కల్పింస్తామన్నారు.

# పదేళ్ళు ఎంపిగా వున్నా దృష్టి అంతా లూటీపైనే

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు, మామిడిపండ్ల రైతులనునిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి రూ. 130 కోట్లుకు పైగా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని తండ్రి కొడుకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాండ్, లాండ్, భూఆక్రమణలు, మైనింగ్‌లతో కోట్లాదిరూపాయలు సంపాదిస్తున్నా రని అన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేస్తే పీలేరులో కూడా మరో పుంగనూరు తయారవు తుందని అన్నారు. భారతీయ జనతాపార్టీ అధికారం లోకి వస్తే మతకలహాలు వస్తాయని మసీదులలో కరపత్రాలు పంపిణీ చేయడం ఆపార్టీకి సిగ్గుచేటని అన్నారు. ముస్లిం సోదరులకు ఎటువంటి నష్టం వాటిల్లదని లేనిపోని అపోహాలు పెట్టుకోవద్దని తమకుటుంబానికి మంచి చేయడం మాత్రమే తెలుసునని చెడు చేయడం మానాన్న అమరనాథరెడ్డి నేర్పలేదన్నారు. అక్రమ సంపాదనతో డబ్బులు పెట్టి గెలవాలని చూస్తున్న పెద్దిరెడ్డి ఆటలు ఇక సాగవని అన్నారు. సొంతపార్టీ పెట్టి ఎదుగుదామని రామచంద్రయాదవ్ పుంగనూరులో ప్రచారం చేస్తుంటే ఓర్వలేక ప్రచార వాహనాలకు నిప్పుపెట్టి భయాంధోళనలను సృష్టిస్తున్నారన్నారు. కేంద్ర బలగాలతో సుమారు 15 నియోజకవర్గాలను కేంద్ర బలగాలు రావడమే కాకుండా పోలింగ్ కేంధ్రాలలో వీడియోలను పెట్టి పగడ్బంధీగా ఎన్నికలు జరుగుతాయన్నారు. రైల్వేజోన్‌ను సుమారు రూ. 3వేల కోట్లతో కడప, బెంగుళూరుకు శాంక్షన్ చేస్తే అది సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గం పులివెందుల మీదుగా తీసుకుపోతుంటే మన ఎంపి ఏమి చేస్తున్నాడని నిలదీశారు. కోట్లాధి రూపాయలు ఖర్చుచేసి గెలవాలంటే ఇక వాటికి చరమగీతం పాడే రోజులు వచ్చాయని అన్నారు. సమస్యలు సృష్టిస్తే జైలుకు పోతారని అన్నారు. పీలేరులో ఈ నెల 8వ తేదీనప్రధానమంత్రి మోడీ భహిరంగసభ వుంటుందని బుధవారం మధ్యాహ్నం 3గంటలకు జరగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని, సభను జయప్రధం చేయాలని కోరారు. అవినీతిపరులు కావాలో నీతినిజాయతీ పరులు కావాలో ప్రజలు తేల్చాల్సిన అవసరం ఎంతైనా వుందనిఆయన పిలుపునిచ్చారు. ఎంపికి కాగడా గుర్తుకు ఓటువేయాలని, ఎమ్మెల్యేకి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అన్నదమ్ములైన మమ్ములను ఆదరించాలనికోరారు. నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పీలేరు నియోజవర్గాన్ని పరుగులు పెట్టామని వేలది కోట్లు ఖర్చుచేసి పీలేరును, రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశామని అన్నారు. తమకు ఇప్పుడు మీరు అధికారమిస్తే అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి గ్రామాలవారీగా సమీక్షలు నిర్వహించి పీలేరులో 8వతేదీన జరిగే బహిరంగసభ విజయవంతం కోసం కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, బెజవాడ దినేష్, నాయకులుఎమ్‌ఎల్‌ఎన్ మూర్తిరావు, రెడ్డెప్పరెడ్డి, బయారెడ్డి, యస్. వెంకటరమన, దద్దాల హరిప్రసాద్‌నాయుడు, మురళీకృష్ణ, అనిల్‌కుమార్‌యాదవ్, అంజప్ప, నారయణ, జ్యోతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఏజాజ్ అహ్మద్, నౌషాద్‌అహ్మద్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు

## ఎంపీ, ఎమ్మెల్యేలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



పీలేరు, మే 04 ప్రభాతవార్తః

పట్టణంలోని కోటపల్లె మార్గంలో వైఎస్సార్‌సీపీ యువనాయకులు జీవి.రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే ప్రజలందరు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలోఎంపీటీసీ నరసింహారెడ్డి, నాయకులు కష్ణారెడ్డి, సురేంద్రనాధరెడ్డి, వెంకటరమణారెడ్డి, అరుణ, ద్వారకరనాథరెడ్డి, సీవీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఏపీ ఎస్సీ బలగాలతో పోలీసులు కవాతు

### ప్రశాంత వాతావరణంలో సర్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యం



మైదుకూరు రూరల్,మే 04,ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో మైదుకూరు అర్బన్ పరిధిలోని జాండ్ల వరంలో ఏపీ ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ సి.ఐ మస్తాన్ ఆధ్వర్యంలో క్రిటికల్ గ్రామమైన జాండ్ల వరంలో ఏపీఎస్పీ బలగాలతో ఫుట్ మార్చ్ నిర్వహించారు.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు.ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి,రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.ఎస్.ఐ గణ మద్దిలేటి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పీఓలు ఏపీఓలు కీలకం



పీలేరు, మే 04 ప్రభాతవార్తః జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు కీలకంగా వ్యవహరించాలని ఎన్నికల పరిశీలకులు కవిత అన్నారు. శనివారం పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గంలో ఎన్నికలవిధులకు హాజరయ్యే 665 మంది పీఓలు, ఏపీఓలకు శుక్ర, శనివారాల్లో శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలింగ్‌నాడు ఎలాంటి ఆరోపణలు రాకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి విషయాన్ని ఎన్నికల కమిషన్ వీక్షించేందుకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే గతంలో జరిగిన ఎన్నికల్లో ఘర్షణలు జరిగిన ప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎలాంటి ఘర్షణలకు అవకాశం ఉండదన్నారు. ఓటింగ్‌కోసం వచ్చే ఓటర్ల వద్ద ఎన్నికల కమిషన్ జారీచేసిన గుర్తింపు కార్డు, లేదా ఇతరప్రభుత్వం చే జారీచేయబడిన గుర్తింపు కార్డులను పరిశీలించి ఓటింగ్‌కు అనుమతించాలని సూచించారు. ఓటు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల దష్టికి తీసుకుపోయి వారు ఇచ్చిన సూచనలు మేరకు వ్యవహరించాలన్నారు. నియోజకవర్గంలో 282 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 60 శాతం వాటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. వాటిలో వెబ్‌కాస్టింగ్ తొలి పర్యాయం ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికలలో పోలింగ్ విదులకు వచ్చిన వారే ఎక్కువగా ఈఎన్నికలకు వచ్చినందున కొత్తగా వచ్చే సందేహాలను మాస్టర్ ట్రైనర్ వద్ద నివత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి మహబూబ్‌బాషా, మాస్టర్ ట్రైనర్ రామమోమన్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బత్యాల కోటకు బీటలు: సొంత తమ్ముడి తో సహా 100 కుటుంబాలు అరుంధతీతు లు వైసీపీలోకి చేరిక.

రైల్వే కోడూరు మే 4 ప్రభాతవార్త..



ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా చేసిన ,చేస్తున్న నవరత్నాలలో ఏ ఒక్కటి వదలకుండా, అందుబాటులో ఉండే, ముఖ్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ , అమ్మ ఒడి, రైతు భరోసా, పింఛన్లు,అనేక పథకాలు సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులై , శుక్రవారం రాత్రి కోడూరు మండలంలో శెట్టిగుంట పంచాయతీ లక్ష్మి%శీ%గారిపల్లి అరుంధతివాడ కు చెందిన సుమారు 100 కుటుంబాలు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సగర్వముగా ఆహ్వానించారు. అనంతరం కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చిన తెలిసిన వెంటనే మీ ముందు ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్థానిక నాయకులు అంబటి మురళి, ఆధాం సాహెబ్,బత్యాల నంద గోపాల్,మహేష్, నగరిపాటి కోటేశ్వర,ఈశ్వరయ్య, నాగ రాజు, వెంకటయ్య, సిద్దయ్య,మనెయ్య,బాబు, సంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతివిద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



బద్వేలు అర్బన్, మే 4 ప్రభాతవార్త:

ప్రతివిద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించడంతో పాటు తల్లిదండ్రులకలలను సాకారం చేయాలని మహనీయుల జయంతుల ఉత్సవ కమిటి ఆశయా సాధన కమిటి సభ అధ్యక్షులు తలారిరత్నం, కమిటి ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, యోగివేమన యూనివర్సిటి మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావులు అన్నారు. శనివారం పట్టనంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ 2024 ఎస్ఎస్‌సీపరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి, రెండవ, మూడవ ఉన్నత శ్రేణి విద్యార్థులను 18వ మందిని గుర్తించివారికి మహనీయుల ఉత్సవ కమిటి లోగో, మెమెంటో, ప్రశంసా పత్రము, మహనీయుల జీవితచరిత్ర పుస్తకాలను అందించడం జరిగింది. అనంతరం వారి తల్లిదండ్రులను పూలమాలలు, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మహనీయుల జీవితాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని , సమాజానికి వారి జీతతాలను త్యాగం చేసిన మహానుభావుల ఆశయ సాధనకు మనందరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో రామసుబ్బయ్య, మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలి

కొండాపురం, మే 4, ప్రభాతవార్త ః

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు అన్నారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శనివారం కొండాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన పి.అనంతపురం, కొండాపురం, పొట్టిపాడు, చౌటుపల్లెలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే తమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల్లో భయాందోళనను పోగొట్టి, పోలింగ్ రోజు ఎవరైనా ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించినట్లైతే వారి మీద చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ డీఎస్పీ శ్రీకాంత్, కొండాపురం సీఐ వేణుగోపాల్, కొండాపురం ఎస్పై యోగీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వానికి

# మళ్లీ పట్టం కట్టండి

వేంపల్లె, మే 4, ప్రభాతవార్త ః



ఐదేళ్లపాటు సంక్షేమ పాలన అందించిన వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించి పట్టం కట్టాలని నేతలు యువరాజ్‌రెడ్డి, ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డిలు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం వేంపల్లెలోని పులివెందుల రోడ్డు, కడపరోడ్డు, పాతహాలు వీధి, తొట్టివీధి, ఖతీప్‌వీధి, తదితర ప్రాంతాల్లో మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, మాజీ ఉప సర్పంచి మునీర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా గడపగడపకు వైసీపీ ఎన్నికల ప్రచారం



పోరుమామిళ్ల , మే4 ప్రభాతవార్త :

పట్టణంలోని ఉద్దికట్ట మరియు సుంకేసుల పల్లి గ్రామాలలో శనివారం వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జిల్లా పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధనుఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాము ఎక్కడ ప్రచారం చేసిన అక్కడ ప్రజలుతమ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తులు స్వాహా చేయడానికే భూ హక్కుల చట్టం

ఈ చట్టంవలన ప్రజల ఆస్తులకు భద్రత దీనిని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, ప్రజా సంఘాలు రెండు నెలల పాటు వివిధ రూపాల్లో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం చాప కింద నీరులాగా ఈ చట్టాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగముని, న్యాయవాదులు రాజ్‌కుమార్‌రాజు, ఆనంద్‌కుమార్, చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమయున్ బాషా, రెడ్డిబాషా, ఖాదర్‌బాషా, రవిశంకర్, ఇలియాస్ బాషా, వరలక్ష్మి, కుష్ణమ, ఉత్తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత పుల్లయ్య సేవలు మరువలేనివి



బద్వేలు అర్బన్, మే 4 ప్రభాతవార్త:

బద్వేలు ప్రాంతంలో అనేక దేవాలయాలకు వారి శక్తి వంచన లేకుండా కృషిచేసిఆలయాల అభివృద్ధికి పాటుపడుతూ బద్వేలు ప్రాంత ప్రజల అభిమానాన్ని సల్లకొలుసుల పుల్లయ్య సేవలు మరువలేనివని పిన్నిబోయిన నరసింహాయాదవ్, కేవి.సుబ్బారావులతో పాటు పలువురు అన్నారు. శనివారం పుల్లయ్య 4వ వర్థంతిసందర్భంగా నిరాశ్రయుల వసతిగృహంలోని అనాద వృద్ధులకు అన్నదానం మైదుకూరు రోడ్డులోని చలివేంద్రంవద్ద పాదచారులకు సల్లకొలుసుల రమణమ్మ,కుమారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కుమార్తె నాగరత్నమ్మ కుటుంబసభ్యుల చేతుల మీదుగా పలువురికి వితరణ చేశారు. ప్రతి వర్థంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తుంచుకుని పలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోపా మహిళా విభాగం సెక్రటరీ పెసల శ్రీవాణి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్దే మాకు శ్రీరామరక్ష-ఎమ్మెల్యే

దువ్వూరు, మే 04, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్దే మా గెలుపుకు శ్రీరామరక్ష అని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త నాగిరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయితీలోని బైనపల్లె, అంబేద్కర్ నగర్, చింతకుంట గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు మళ్లీ రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పేర్కొన్నారు. వైకాపా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడితే చేసే సంక్షేమ పథకాలను గురించివివరించారు. తెలుగుదేశం ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితమైదని, ఆ వాగ్దానాలు ఎవరు నెరవేర్చరని, చంద్రబాబు మాటలు నమ్మరాదని విమర్శించారు. అనంతరం చింతకుంట మసీదులలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వరద ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం





ప్రొద్దుటూరు, మే 04, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయం 32న 24 మున్సిపల్‌వార్డులలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసిఅఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. సాయంత్రం ప్రొద్దుటూరు మండలం కల్లూరు, చౌరెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమనిమే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను ఎంపీగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమ్మకు వందనం, మహిళా శక్తి తదితర పథకాల ద్వారా చేకూరే లబ్దిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్ఞాఇక టీడీపీ నాయకులు గొల్ల నరసింహులు, నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి నాయకులు చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి మరియుగ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైకాపాలోకి 60 కుటుంబాలు చేరిక



వేంపల్లె, మే 4, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని పాతహాల్ సమీపంలో శనివారం మాజీ ఉప సర్పంచి మునీర్ ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు టీడీపీ నుండి వైఎస్ ఆర్‌సీపీలోకి చేరారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా యువరాజ్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనుల సమక్షంలో 60 కుటుంబాల వారికి వైఎస్‌ఆర్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గడిచిన ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ చేసిన అభివృద్ధిని చూసి వైఎస్‌ఆర్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త వైకాపా బలోపేతం కోసం ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఎంపీటీసీలు కటిక చంద్ర, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, మైనార్టి నాయకులు నిసార్ అహమ్మద్, నసీమ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో షేక్షా, మస్తాన్, రఫి, కల్లూరు మహబూబ్‌బాషా, చిలేకాంపల్లె మహబూబ్ హుసేన్, గఫార్, మహమ్మద్ అలీ, బాబావలి, అబ్దుల్, తదితరులు వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. కడప లీగల్,

## ప్రజల ఆస్తులు స్వాహా చేయడానికే భూ హక్కుల చట్టం



రాయచోటి గ్రామీణ, మే 4, ప్రభాతవార్త:

దేశంలో 29 రాష్ట్రాల్లో లేని భూ హక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చి ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేసిందని ప్రభుత్వం దీనిని రద్దు చేయకుంటే మరో బలమైన ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పి.రెడ్డయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తేవాలనుకుంటే ఉన్న చట్టాల కంటే మెరుగైనదిగా ఉండాలి. కానీ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం-22 ప్రజల ఆస్తులకు ఏమాత్రం భద్రత ఇవ్వదని వారన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటీవ్ న్యాయవ్యవస్థలని ఇవి స్వతంత్రంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ ఉంటుందని వారన్నారు. ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయించే అధికారం న్యాయ వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిందని కానీ భూ హక్కుల చట్టం రెవెన్యూ అధికారులను న్యాయమూర్తులను చేస్తూ ప్రజల ఆస్తులకు హక్కులను వారు ఎనిర్ణయించేటట్లుగా ఈ చట్టం ఉందని దీని వలన న్యాయ వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన స్వతంత్రతను కోల్పోయే పరిస్థితి వస్తుందని దీనితో ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకులు చెప్పినట్లు బూములు హక్కులు నిర్ణయించబడతాయని ఈ పరిస్థితి సమాజానికి పెద్ద ప్రమాదం అని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 553 సివిల్ కోర్టులు 12 వేల మంది సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నప్పటికీ కేసులు ఆలస్యం అవుతున్నాయని అయితే టైటిలింగ్ యాక్ట్ ప్రకారం 26 ట్రిబ్యునల్స్ రాష్ట్రంలో పనిచేసి త్వరితగతిన కేసులు పరిష్కరిస్తామని చెప్పడం అందరి చెవుల్లో పువ్వులు పెట్టడమేనని వారన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రంలో ఉన్న 553 సివిల్ కోర్టులలో వివాదాల పరిష్కారానికి కేసులు వేయడం కుదరదని ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను హైకోర్టులో రివిజన్‌మాత్రమే చేయవచ్చునని దీని వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని వారన్నారు. వివాదాలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలా కాకుండా న్యాయ వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నించడం సరైంది కాదన్నారు. ఈ చట్టంవలన ప్రజల ఆస్తులకు భద్రత దీనిని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, ప్రజా సంఘాలు రెండు నెలల పాటు వివిధ రూపాల్లో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం చాప కింద నీరులాగా ఈ చట్టాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగముని, న్యాయవాదులు రాజ్‌కుమార్‌రాజు, ఆనంద్‌కుమార్, చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమయున్ బాషా, రెడ్డిబాషా, ఖాదర్‌బాషా, రవిశంకర్, ఇలియాస్ బాషా, వరలక్ష్మి, కుష్ణుమ, ఉత్తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి దోపిడీకి అడ్డుకట్ట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



పీలేరు, మే 04 ప్రభాతవార్తః

పెద్దిరెడ్డిదోపిడీకి అడ్డుకట్ట వేయడానికి ఈఎన్నికలే మంచి అవకాశం అని మాజీ సీఎం బాజాపా ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తెదేపా ఎమ్మెల్యేఅభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిలు సంయుక్తంగా అన్నారు. శనివారం పీలేరు, కేవి.పల్లె మ ండలాల కార్యకర్తలతో స్థానిక పార్టీ కార్యాలయంలోవిస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎంపీగా పదేళ్లకాలం కాలయాపన చేశారని అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఇసుక, మట్టి, భూదందాలతో రూ.కోట్లు గడించారని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో పాడిరైతులను మోసం చేస్తూ ఏటా కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. పీలేరు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఓట్లు వేస్తే ఇదే సంస్కృతిని పార్లమెంటు నియోజకవర్గాలలో కూడా విస్తరింప చేస్తారని అన్నారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గత పదేళ్లగా పదవిలో ఉంటూ వాల్మీకిపురంలో అగ్నిమాపక కేంద్రం , సబ్‌జైలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తే ఇప్పటికి మొండిగోడలకే పరిమితం చేశారని అన్నారు. పీలేరు, వాల్మీకిపురం, కలికిరి, ప్రభుత్వాసుపత్రి స్థాయి పెంపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తాను మంజూరు చేయిస్తే పూర్తిచేయడానికి పదేళ్లకాలం పట్టిందన్నారు. ఈనెల 8న కలికిరిలో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాన్ హాజరయ్యే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, బెజవాడ దినేష్‌రెడ్డి, తిమ్మాపురం రఘునాథరెడ్డి, కోటపల్లె బాబురెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి, అమర్నాధరెడ్డి, లక్ష్మీకరరెడ్డి, రాజ, రెడ్డెప్ప, పీలేరు, కేవి.పల్లె మండలాల తెదేపా , బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు , నల్లారిఅభిమానులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటరును సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు, మే 04 ప్రభాతవార్తః 163 పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటరును ఓటర్లు పీలేరు నియోజకవర్గం ఎన్నికల అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ శనివారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మే 5,6, తేదీలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను నిర్వహించామన్నారు. 5,6వ తేదీలలో అత్యవసర సర్వీసుల్లో పనిచేసే ఉద్యోగులు, పోలీసులకు మే 6న ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలు, బీఎల్ఓలు సెక్టార్అధికారులు,ఎన్నికలవిధులకు హాజరయ్యే ఇతర సిబ్బంది ఓపీఓలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

### రాష్ట్రంలో యువతకు 20 లక్షల

## ఉద్యోగాలు ఇవ్వడమే ప్రధాన లక్ష్యం

హత్యారాజకీయాలను నమ్మొద్దని యువతను కోరుతున్నా. బాబాయిని చంపింది ఎవరు, హుకిల్డ్ బాబాయ్, టివిలో తొలుత గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలిపోటుగా మారిపోయింది. వివేకం సినిమాలో చార్జిషీటు సేమ్ టు సేమ్ ఉంది. బాబాయిని చంపి చంద్రబాబుపై నెట్టారు.

జగన్ ఐపిఎల్ టీమ్ పెడతారట. దానిపేరు కోడికత్తి వారియర్స్. బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట అంబటి, గంట అవంతి, బూతుల స్టార్ సన్నబియ్యం సన్నాసి, మొత్తం విప్పేసిన గోరంట్ల ఇందులో ఆటగాళ్లుగా పెడితే బాగుంటుంది. ఇలాంటి వాళ్లు చేతిలో మన భవిష్యత్తు పెడతామా, యువత ఆలోచించాలి. చంద్రబాబుపై నిందలు వేశారు. నిజం నిప్పులాంటిది. సునీత రూపంలో బయటకు వచ్చింది. ఇప్పుడైనా ఎవరు చంపారో అర్థమైందా? చంద్రబాబు ఏనాడూ హత్యారాజకీయాలు, మతఘర్షణలు ప్రోత్సహించలేదు. పిల్లలు బాగా చదువుకుని ప్రపంచంలో తెలుగువారు అగ్రగామిగా ఉండాలనేదే ఆయన ఆకాంక్ష. ఎన్టీఆర్ నుంచి అదే ఆశయంతో పనిచేశారు. టిడిపి పాలనలో పెట్టుబడులు,తెచ్చాం. ఈసారి కూటమిని గెలిపిస్తే కుల,మత,ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం. సొంత తల్లి,చెల్లెలే ఆయనను నమ్మడంలేదు. అయిదుకోట్ల ఆంధ్రులు ఎలా నమ్మాలి? సొంతవారికి న్యాయం చేయనివాడు, అవమానించినవాడు మనకు న్యాయం చేస్తాడా ఆలోచించాలి. సిబిఎన్ అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు, చంద్రబాబు హయాంలో కియా, హెచ్ సిఎల్, ఫ్యాక్స్ కాన్, జోహో వంటి పరిశ్రమలు వచ్చాయి. జగన్ చూసి అమర్ రాజా, లులూ, హెచ్ఎస్ బిసి, జాకీ పక్కరాష్ట్రానికి పారిపోయాయి. ఎవరినీ వదిలిపెట్టలేదు సైకో జగన్. 2014లో ఎపి విభజన జరిగింది. కట్టుబట్టలతో బయటకు గెంటారు. పాలకులు చెప్పలేదు. సచివాలయం, అసెంబ్లీ హైదరాబాద్ లో ఉంది. 5కోట్ల ఆంధ్రులను ఒప్పించి ఒకే రాజధాని, ఒకేరాష్ట్రమని అమరావతిని ఒప్పించారు. 15లక్షలకోట్లు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు. కియా, హెచ్ సిఎల్ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేశాం.

ఫ్యాన్ కు కరెంటు షాక్ ఖాయం అన్నారు.రాజంపేట జోషేవేరు, కడపజిల్లా ఊపే వేరు, ఇక్కడి ప్రజల జోష్ చూస్తుంటే ఫ్యాన్ మాడిమసైపోవడం ఖాయం. మే 13న ఫ్యాన్ కు కరెంటు షాక్ ఇవ్వబోతున్నారు. అన్నమాచార్యులు జన్మించిన నేల ఈ పుణ్యభూమి,సిద్దవటం కోట, చారిత్మాత్మక గండికోట, ప్రఖ్యాతిగాంచిన దర్గా ఇక్కడ కొలువయ్యాయి. మేం అధికారంలో ఉన్నపుడు కడపకు అనేక కార్యక్రమాలు చేశాం. ఒంటిమిట్ట ఆలయాన్ని వందకోట్లతో అభివృద్ధి చేశాం. గండికోటను ఇంటర్నేషనల్ టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేశాం, కడప దర్గాను అభివృద్ధి చేయడమేగాక హజ్ హౌస్ తెచ్చాం. గండికోట ప్రాజెక్టు పూర్తిచేసి పులివెందులకు కూడా నీళ్లిచ్చిన వ్యక్తిని చంద్రబాబు. బాబు ఒక్కటే నమ్ముతారు. ఎన్నికలప్పుడు 3నెలలే రాజకీయాలు, ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తారు. 2019లో ఒక్క అవకాశం మాయలో మోసపోయాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2.3లక్షల పోస్టులు భర్తీ అన్నాడు. ఒక్క పోస్టు భర్తీచేశాడా? 25కి 25 ఎంపిలు ఇస్తే ప్రత్యేక హోదా తెస్తానన్నారు. 31మంది ఉన్నారు. ఏనాడైనా రాష్ట్రం గురించి పార్లమెంటులో మాట్లాడారా? యువత ఆలోచించాలి. కడప స్టీల్ ప్లాంట్ లో ఒక్క ఇటుక వేశారా?గత ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని స్థానాల్లో వైసిపిని గెలిపించారు. ఉమ్మడి కడపకు ఒక్క కంపెనీ, ఒక్క ఉద్యోగం తెచ్చారా? కడప స్టీల్ ప్లాంట్ లో ఒక్క ఇటుకవేశారా? నాడునేడు రాయలసీమకు అండగా నిలబడింది టిడిపి అని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. పాదయాత్ర సమయంలో మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ఇచ్చా. హార్టికల్చర్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం, ప్రతిగడపకు పైప్ లైన్ ద్వారా కుళాయి నీరిస్తాం. కడపను స్పోర్ట్స్ సిటీగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం. యువగళం పాదయాత్రలో కడప ప్రజలు కష్టాలు నేరుగా తెలుసుకున్నా. ప్రజల కష్టాలు తీర్చేందుకే చంద్రబాబు, పవనన్న సూపర్ 6 హామీలు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే. 5సంవత్సరాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం, ప్యూన్ నుంచి గ్రూప్ వరకు యూనిఫైడ్ వెబ్ సైట్, నోటిఫికేషన్ తెస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తాం.



ఆంధ్రులారా మేలుకోండి...ఇంకెన్నాళ్లు వలసబతుకులు?

కడపసాక్షిగా ఎపి ప్రజలకు పిలుపునిస్తున్నా. మేలుకోండి ఆంధ్రులారా! ఎన్నాళ్లు ఉద్యోగాల కోసం పొరుగురాష్ట్రాలకు వలస వెళ్లాలి. మనకు పౌరుషం లేదా, ఆత్మగౌరవం లేదా, పరిశ్రమలు తెచ్చుకోలేమా, 63సంవత్సరాలు కష్టపడి హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. ఆ చరిత్రను తిరగరాసేదానికే అమరావతి రాజధానిగా ప్రకటించాం. టిడిపి హయాంలో సాగు,తాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు తెచ్చాం. నేను యువగళంలో ఎక్కువ నడిచింది రాయలసీమలోనే. కియా, టిసిఎల్ ఎదుట సెల్ఫీ ఛాలెంజ్ విసిరాను. జగన్ ఒక్క కంపెనీ అయినా తీసుకువచ్చారా అని సవాల్ విసిరా. అక్కడ నుంచి సౌండ్ రాలేదు. జగన్ పనైపోయింది. జరుగు జగన్, వచ్చేది కూటమి ప్రభుత్వమే. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కులం, మతం పక్కనబెట్టి కూటమి అభ్యర్థులను గెలిపించండి. వైసిపి నాయకులకు తెలిసింది ఒక్కటే కులం, మతం, ప్రాంతం పేరుతో చిచ్చుపెట్టడం. సిఎఎపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు. మన ఓటుపైనే మన భవిష్యత్ ఆధారపడి ఉంది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మాణం, రాష్ట్రమంతా సమగ్రాభివృద్ధి చేస్తాం. మీ ఆలోచనలు ఏమిటి తెలుసుకోవడానికి వచ్చాను. జగన్ లా పరదాలు కట్టుకుని తిరగాలని నాకు లేదు.పరిశ్రమలకు కులం రంగు రుద్దుతున్నారు.

5కోట్ల ఆంధ్రులు తెలుసుకోవాలి. జగన్ వచ్చాక పరిశ్రమలకు పార్టీ పేర్లు రుద్దుతున్నారు. అమర్ రాజా బ్యాటరీ అత్యధిక పన్ను కట్టే కంపెనీ. జయదేవ్ టిడిపి ఎంపిగా ఉన్నారని వేధించి పొల్యూషన్, లేబర్ డిపార్ట్ మెంట్ తో దాడులు చేయించి ఇబ్బందిపెట్టారు. దాంతో అమర్ రాజా విస్తరణ ప్లాంటు తెలంగాణాకు వెళ్లింది. 20వేల ఉద్యోగాలు వెళ్లిపోయాయి. టిడిపి అధికారంలో ఉండగా భారతి, సాక్షి, సాండూర్ పవర్ జోలికి వెళ్లామా? పార్టీలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి, ఉపాధి కల్పనే బాబు లక్ష్యం. జగన్ పిపిఎలు రద్దుచేశారు, క్వారీ ఓనర్లు, మైన్ ఓనర్ల నుంచి పాపాల మిధున్ రెడ్డి మైన్లు కూడా లాక్కున్నారు. దీనివల్ల నష్టపోయింది ఎపి యువత. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు వచ్చి ఎపిలో పెట్టుబడి పెడతారు. అయిదేళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదు. అందుకే ఫ్యాన్ కు కరెంటు షాక్ ఇవ్వాలి. మన ప్రభుత్వం వస్తుంది. ఎంఎస్ ఎంఈలకు సబ్సిడీలు ఇస్తాం. జగన్ వచ్చాక వంద సంక్షేమాలు రద్దుచేశారు. జగన్ ఆపేసిన సంక్షేమపథకాలు ప్రారంభించే బాధ్యత తీసుకుంటాం. అందులో భాగంగా అన్నా క్యాంటీన్లు తెరిపిస్తాం.భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ చేపిస్తామన్నారు.

వైసిపి నాయకులు యథేచ్ఛగా భూకుంభకోణాలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై ఎంక్వయిరీ వేస్తాం, బలవంతం భూములు లాక్కున్న వారిపై చర్యలు, వాస్తవదారులకు అందజేసే బాధ్యత తీసుకుంటాం. రాబోయేది డబుల్ ఇంజన్ ప్రభుత్వం, అహర్నిశలు కష్టపడి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం. జగన్ విధ్వంసక పాలనలో వెళ్లిపోయిన పరిశ్రమలను బతిమాలి తిరిగి పెట్టుబడులను ఎపికి తెచ్చి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం. స్థానికంగానే యువతకు ఉద్యోగాలిస్తాం. చంద్రబాబు హయాంలో షామి ఫోన్, కియా, అపోలో టైర్స్, హీరో, ఏసియన్ పెయింట్స్, బర్జర్ పెయింట్స్ మేడిన్ ఎపి. అయిదేళ్లలో ఎన్నో పరిశ్రమలు తెచ్చాం. అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలనికోరారు.

అరాచక ప్రభుత్వం పోవాలంటే కూటమి ఎంపి అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా సుబ్రహ్మణ్యంను గెలిపించాలి. అప్పుడే నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి. 2014లో మేం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో వేలకోట్లతో అభివృద్ధి చేశాం. అయినా ప్రజలు వైసిపిని గెలిపించారు. భూకబ్జాలు చేస్తూ కొండలు, గుట్టలు, శ్మశానాలు కొట్టేస్తున్నారు. కబ్జాదారుగా పేరొందిన ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డికే మళ్లీ జగన్ టిక్కె ట్ ఇచ్చారు. ఈసారి ఆయనను గెలిపిస్తే మన ఇంటిపైన ఉన్న కప్పు కూడా పీక్కెళతారు. రాత్రికిరాత్రి భూములు లాక్కుంటారు. అది ఆగాలంటే సుబ్రహ్మణ్యంను భారీ మెజారిటీతో శాసనసభకు పంపిండి. ఎంపి అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి పోటీచేస్తున్నారు. ఆయన హయాంలో కౌలు రైతులకు చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టాన్ని ఆదర్శంగా మేం తీసుకుంటాం. మంచి ఆలోచనలను ఉన్నవ్యక్తి. పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చే దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి. పాపాల మిథున్ రెడ్డిని 2 సార్లు గెలిపించారు. ఒక్క పరిశ్రమ తెచ్చారా, ఉద్యోగాలు ఇచ్చారా. మన కోసం పనిచేసే కిరణ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. రాజంపేట టిడిపి అభ్యర్థి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నేను అభ్యర్థిగా వచ్చిన 30రోజుల్లో చంద్రబాబు ఇక్కడకు వచ్చి రాజంపేటను జిల్లా కేంద్రం చేయిస్తానని హామీ ఇప్పించాను. జిల్లా కేంద్రం రాకుండా చేసిన వ్యక్తి స్థానికుడా, నేను స్థానికుడినా? రాజంపేట ఆకాంక్షలను అసెంబ్లీలో విన్పించి జిల్లా కేంద్రం చేయిస్తాను. రాజంపేటలో మెడికల్ కాలేజి కూడా మంజూరు చేయిస్తాం. రాజంపేట అసెంబ్లీ అభివృద్ధికి కట్టుబడి ఉంటా. టిడిపి అజెండా అమలుచేస్తాను%ా% ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, వేమన సతీష్, మల్లెల శ్రీవాణి, కుసుమ కుమారి, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు ,కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## తాటి ముంజలు...కర్బూజాలు భలే..భలే

**జోరందుకొన్న అమ్మకాలువేసవి దాహార్తిని తీరుస్తున్న కాయలు...**



రామసముద్రం, మే 4 ప్రభాతవార్త:

వేసవి ఎండలు రోజు రోజుకు భగ్గుమనే విధంగా మండుతున్నాయి. ఈ ఎండ వేడిమికి తట్టుకోవాలంటే ఈ సీజన్‌లో వచ్చే చల్లటి పానియాలు,పలు రకాల పండ్లు తినాల్సి వస్తుంది. ఏప్రిల్, మే నెలలో ప్రతి ఏటా సీజన్‌ఫ్రూట్స్ అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా తాటిముంజలు, కర్బూజ, దోసకాయ వంటి కాయలు సీజన్‌లో మాత్రమే దొరుకుతాయి.



మదనపల్లెలో ఎక్కడ చూసినా తాటిముంజులు అమ్మకానికి ఉంచారు. జత తాటి ముంజలు రూ.20కి రెండు చొప్పున అమ్ముతున్నారు. డజను రూ.120లు ఇవి తినడానికి తీయ్యదనంతో పాటు రుచికరంగా ఉంటాయి. వీటిని తింటే వేసవిలో ఆరోగ్యానికి ఉపయోగకరం. ఇక కర్బూజ కాయలు అయితే జనవరి మాసం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఎండలు ఎక్కువుగా ఉండడంతో వీటి వినియోగం అధికంగా ఉంది. కిలో కాయ రూ.25నుండి 30వరకు అమ్ముతున్నారు. పనస ఇప్పుడిప్పుడే అమ్మకానికి వస్తున్నాయి. మార్కెట్‌లోకి వచ్చాయి. ఒకొక ౘ కాయ సైజును బట్టి రూ. 80నుండి 150 వరకు ఉన్నాయి. పనసకాయలు ఇప్పుడిప్పుడే దిగుబడి వస్తుండడంతో ధరలు ఎక్కువుగానే ఉన్నాయి. ఈ మూడు రకాల కాయలకు డిమాండ్ ఎక్కువుగా ఉంది.



## జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం.



కడప నగర శివారులోని కే.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సింపోజియం కనెక్ట్-2కే 24 ను నేడు అనగా 04.05.2024 వ తేదీ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి జయ చంద్రా రెడ్డి గారు (మెకానికల్ విభాగం, వై.వి.యు ఇంజనీరింగ్ కళాశాల, ప్రొద్దుటూరు) విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యలో ఇటు తల్లిదండ్రులకు, కళాశాలకు,భావితరాల వారికీ స్ఫూర్తి కలిగే విధంగా, అటు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నోవేటివ్, కొత్త ఆవిష్కరణలకై కళాశాల వనరులు, అధ్యాపక సిబ్బంది వారి మార్గదర్శకాలను, సలహాలను తీసుకుని ఉన్నత రంగాలలో స్థిరపడాలని, క్రమ శిక్షణ కృషి పట్టుదలతో ఉంటే ఏదైన సాధించవచ్చునని,కళాశాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పటిష్ట ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వివిధ కళాశాలల నుండి విద్యార్థులు వివిధ ఈవెంట్లకు పత్ర సమర్పణలు ఏఐ యంఎల్ (ఆవిష్కార్), సివిల్ ఇంజనీరింగ్ (నిర్మాణ్), కంప్యూటర్ సైన్స్ (టెక్నో వేషన్), ఈ.ఈ.ఈ (ఇషణా), ఈ.సీ.ఈ (అవలాంచ్), హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ (ఇన్స్పిరేషన్ ),యం.ఈ (యాంత్రిక సమ్మేళన) వంటి ఈవెంట్లకు రాయలసీమలో వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి పత్ర సమర్పణ, ప్రాజెక్టు ఎక్స్ పో, పేపర్ ప్రజెంటేషన్ లకు 1000 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ప్రతిభను, ఆధునిక సాంకేతికను వెలికితీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి గారు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి నాగేశ్వర ప్రసాద్ గారు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్ గారు, వివిధ విభాగాదిపతులు, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ సయ్యద్ జహీరుద్దీన్ గారు, సమన్వయకర్తలు శ్రీమతి లీనా రాస్తాపూర్ గారు, డాక్టర్ బి వీర శంకర్ గారు, శ్రీ జె సురేష్ బాబు గారు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వివిధ కళాశాల నుండి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.